మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 12 సంచిక :360 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 21-05-2024 పేజీలు :4 వెల : 2రూ




**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీ ఈరోజు(సోమవారం)తో ముగిసింది. దీంతో ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈ మేరకు ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించే విషయంపై రౌస్ అవెన్యూ కోర్టు విచారించింది. అయితే కవితను కోర్టులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈడీ, సీబీఐ అధికారులు హాజరుపరిచారు. సీబీఐ కేసులో కవితకు జ్యుడీషియల్ రిమాండ్ జూన్3 వరకు కోర్టు పొడిగించింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ దాఖలు చేసిన తాజా ఛార్జ్ షీట్‌పై విచారణ కొనసాగుతోంది. తాజా ఛార్జ్ షీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై కోర్టు విచారణ జరుపుతుంది. తాజా ఛార్జ్ షీట్‌లో కొన్ని అంశాలపై సీబీఐ అధికారులను జడ్జి కావేరి బవేజా వివరణ అడిగారు. 15 నిమిషాలు కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది.

## ఎస్‌బిఐవినియోగదారులకు బిగ్ అలర్ట్..

## మీకూ ఆ మెస్సేజ్ వచ్చిందా..?





**నమస్తే హైదరాబాద్ :** ప్రస్తుత కాలంలో.. స్మార్ట్ ఫోన్ వినియోగం చాలా పెరిగింది. దీంతో.. ప్రతి పనిని మొబైల్ ద్వారానే చేసుకుంటున్నారు జనాలు. ఆన్ లైన్ షాపింగ్ పేరుతో కూరగాయల దగ్గరి నుంచి ప్రతి ఒక్కటీ ఆన్‌లైన్‌లోనే కొంటున్నారు. కూరగాయల మార్కెట్‌కు వెళ్లి కొత్తిమీర కట్ట కొన్నా.. డబ్బులకు బదులు యూపీఐ పేమెంట్సే చేస్తున్నారంటే.. డిజిటల్ పేమెంట్స్ ఎంతగా చేస్తున్నారో అర్థం చేసుకుంటున్నారు. దీన్నే ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. లాటరీ తగిలిందనో, గిఫ్ట్ వచ్చిందనో.. తక్కువ ధరలో బ్రాండెడ్ వస్తువులు అనో ఏదో విధంగా జనాలను బురిడీ కొట్టించి.. అందిన కాడికి దోచేసి.. ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. ఇదే క్రమంలోనే.. కొత్త మోసానికి తెరలేపారు సైబర్ కేటుగాళ్లు. తాజాగా ఎస్‌బీఐ రివార్డ్స్ పేరిట నకిలీ లింకులు పంపిస్తూ.. మోసాలకు పాల్పడుతున్నారు."మీ ఎస్‌బీఐ రివార్డ్ రూ. 7,250 యాక్టివేట్ అయింది. అది ఈ రోజు ముగిసిపోతుంది. డబ్బులు పొందేందుకు ఎస్‌బీఐ రివార్డ్స్ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. తద్వారా మీ ఖాతాలో డబ్బులు జమ చేసుకోండి.".. అంటూ తెలిసిన నెంబర్ల నుంచి ఓ మెస్సేజ్ వస్తుంది. ఆ మెస్సెజ్‌తో పాటు ఎస్‌బీఐ యోనో పేరురు ఓ లింకును కూడా పంపించగా.. దాన్ని నమ్మి క్లిక్ చేయటంతో.. క్షణాల్లోనే సదరు వినియోదారుని ఖాతాలోని డబ్బులన్ని మాయం అవుతున్నాయి.

## అతికొద్ది కాలంలో ప్రజలతో ఛీ కొట్టించుకుంది కాంగ్రెస్ సర్కార్



**నమస్తే హైదరాబాద్ :** ఖమ్మం, మే 20: ఈనెల 27న ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని... బీజేపీ అభ్యర్థిగా 40 ఏళ్లుగా సిద్ధాంతాన్ని నమ్ముకుని ఎత్తిన జెండా దింపని గుజ్జుల ప్రేమెందర్ రెడ్డిని ఎమ్మెల్సీ బరిలో నిలిపామని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులను ఆనాడే ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించినా నేటికీ అమలు చేయకపోవడం పట్ల ఉద్యోగులు బాధతో ఉన్నారన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల వేతనాలు చెల్లింపు విధానంతో మళ్ళీ ఆర్టీసీని దివాలా తీసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

## మొదటిసారి లాభాల బాటలో బ్యాంకింగ్ రంగం..





**నమస్తే హైదరాబాద్ :** బ్యాంకింగ్ రంగం లాభాల బాటలో పరుగులు తీస్తోంది. గత ఏడాదితో పోలిస్తే.. 2024 ఆర్థిక సంవత్సరంలో తొలిసారిగా బ్యాంకింగ్ రంగ నికర లాభం రూ. 3 లక్షల కోట్లు దాటింది. లిస్టెడ్ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల నికర లాభం ఆర్థిక సంవంత్సరం-2023లో రూ. 2.2 లక్షల కోట్ల నుంచి .. 39% పెరిగి రూ. 3.1 లక్షల కోట్లకు చేరుకుంది. ప్రభుత్వ రంగ బ్యాంకులు 2024 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో రూ. 1.4 లక్షల కోట్ల నికర లాభాన్ని ఆర్జించాయి.. గతేడాది (2023) తో పోలిస్తే 34% పెరుగుదల నమోదైంది. ప్రైవేట్ రంగ బ్యాంకులు రూ. 1.2 లక్షలతో పోలిస్తే తమ నికరలాభం 42% పెరిగి దాదాపు రూ. 1.7 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఏడాది క్రితం నాటి నుంచి బ్యాంకింగ్ రంగంలోని ప్రభుత్వం-ప్రైవేటు రెండు రంగాల మధ్య ఆదాయం భారీ పెరిగింది.కాగా.. బ్యాంకింగ్ రంగం లాభాల బాటలో పయనించడం పట్ల ప్రధాన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశ బ్యాంకింగ్ రంగం నికర లాభం మొదటిసారిగా రూ. 3 లక్షల కోట్లు దాటిందని తెలిపారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో బ్యాంకింగ్ రంగం కుదేలయిందని పేర్కొన్నారు. "గత 10 సంవత్సరాలలో చెప్పుకోదగ్గ మలుపులో ఇదొకటి.. భారతదేశ బ్యాంకింగ్ రంగ నికర లాభం మొదటిసారిగా రూ. 3 లక్షల కోట్లు దాటింది. మేము అధికారంలోకి వచ్చినప్పుడు, ఫోన్-బ్యాంకింగ్ విధానం కారణంగా మన బ్యాంకులు నష్టాలు, అధిక లతో కొట్టుమిట్టాడాయి. పేదలకు బ్యాంకుల తలుపులు మూసివేశారు.. బ్యాంకింగ్ రంగంలో ఈ మెరుగుదల మన పేదలు, రైతులు, లకు రుణ లభ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది." అని ప్రధాని మోదీ అన్నారు.

## ఆ విషయంలో ప్రతిపక్షం వైపు నిలబడాలి: కేటీఆర్




**నమస్తే హైదరాబాద్ :** భద్రాద్రి కొత్తగూడెం: ప్రజాస్వామ్యం వర్థిల్లాలి అంటే చైతన్య గడ్డ అయిన కొత్తగూడెం ప్రజలు ప్రతిపక్షం వైపు నిలబడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. .వరంగల్ - ఖమ్మం - నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కొత్తగూడెం క్లబ్‌లో సోమవారం పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలను అప్రమత్తం చేశామని.. అయినా ప్రజలు మార్పు కోరుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ మాయమాటలను నమ్మి మోసపోయమని ప్రజలు ఇప్పుడు గ్రహిస్తున్నారని చెప్పారు. ప్రత్యక్ష ఎన్నికలో గెలిచిన పార్టీలు నియంతృత్వ పోకడులకు అడ్డుకట్ట వేయడానికి రాజ్యసభ, శాసనమండలి వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రశ్నించేందుకే గ్రాడ్యుయేట్లు ప్రతిపక్ష అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీల్లో ఎన్ని హామీలు అమలు చేశారో ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. సమర్థ ప్రతిపక్షం కోసం ప్రశ్నించే బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా నిలవాలని కేటీఆర్ కోరారు. ఈ సమ్మేళనంలో కేటీఆర్, రాకేష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ, తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## బత్తిని ఫ్యామిలీ చేప ప్రసాదం పంపిణీ..



**నమస్తే హైదరాబాద్ :** ఈ సంవత్సరం మృగశిర కార్తీ జూన్ 8 శనివారం ఉదయం 11 గంటకు ప్రవేశిస్తుందనీ ఆ రోజునే చేప ప్రసాదం పంపిణి చేస్తామని బత్తిని గౌడ్స్ కుటుంబ సభ్యులు తెలియచేశారు. చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

2లో

## ముగిసిన ఐదో విడత ఎన్నికలు.. 56.7 శాతం పోలింగ్ నమోదు

**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ: ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో సోమవారంనాడు జరిగిన లోక్‌సభ ఎన్నికల ఐదో విడత పోలింగ్ ముగిసింది. మొత్తంగా 56.7 శాతం పోలింగ్ నమోదైంది. ఈసీ వివరాల ప్రకారం, పశ్చిమబెంగాల్‌లో గరిష్టంగా 73 శాతం పోలింగ్ నమోదైంది.లఢక్‌లో 67.15, రా?ండ్‌లో 61.90, ఒడిశాలో 60.55, ఉత్తరప్రదేశ్‌లో 55.80, జమ్మూకశ్మీర్‌లో 54.2, బీహార్‌లో 52.35 శాతం పోలింగ్ నమోదు కాగా, మహారాష్ట్రలో అత్యల్పంగా 48.66 శాతం పోలింగ్ జరిగింది. ఈసారి ఎన్నికల బరిలో ఉన్న ప్రముఖులలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయెల్ (ముంబై నార్త్), భారతి పవార్ (దిండోరి), స్మృతి ఇరానీ (అమేథీ),

2లో



# వినియోగదారులకు బిగ్ అలర్ట్.. మీకూ ఆ మెస్సేజ్ వచ్చిందా..?

ఇందులో భాగంగానే.. నిర్మల్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ అనే వీడియోగ్రాఫర్ వాట్సప్ నెంబరు నుంచి అతనికే తెలియకుండా.. పలు గ్రూపులకు ఎస్‌బీఐ రివార్డ్స్ పేరిట మెస్సేజ్ వెళ్లింది. ఈ మెస్సేజ్‌తో పాటు ఓ లింకు కూడా పంపించటంతో.. ఎందుకిలా పంపిస్తున్నాడని ఎవ్వరికీ అర్థం కాలేదు. ఆ గ్రూపుల్లోని కొందరు ప్రవీణ్‌కు ఫోన్ చేసి ఆరా తీయగా.. తాను పంపించలేదని చెప్పటంతో.. విస్తుపోయారు. ఎవ్వరూ ఆ లింకులు ఓపెన్ చేయొద్దని చెప్పటంతో.. అందరూ అప్రమత్తమయ్యారు.

# ముగిసిన ఐదో విడత ఎన్నికలు..

## 56.7 శాతం పోలింగ్ నమోదు

రాజ్‌నాథ్ సింగ్ (లక్నో), ఎల్‌జేపీ–రామ్‌విలాస్ చీఫ్ చిరాగ్ పాశ్వాన్ (హిజాపూర్), మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తనయుడు శ్రీకాంత్ షిండే (కల్యాణ్) ఉన్నారు. రాయబరేలి నుంచి రాహుల్ గాంధీ, శరణ్ నియోజవర్గం నుంచి ఆర్జేడీ చీఫ్ లాలూ కుమార్తె రోహిణి ఆచార్య, ముంబై సౌత్ నుంచి శివసేన–యూబీటీ అభ్యర్థిగా అరవింద్ సావంత్ పోటీ చేస్తున్నారు. జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా నుంచి మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఒమర్ అబ్దుల్లా పోటీలో ఉన్నారు.

# బత్తిని ఫ్యామిలీ చేప ప్రసాదం పంపిణీ..

ఇందులో కీర్తి శేషులు బత్తిని హరినాథ్ గౌడ్ తనయుడు అమర్నాథ్ గౌడ్, ఇతర కుటుంబ సభ్యులు, శివ శంకర్ గౌడ్ ,గౌరీ శంకర గౌడ్, శివ శేఖర్ గౌడ్, సంతోష గౌడ్, మౌళి గౌడ్, రోషన్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమర్నాథ్ గౌడ్ మాట్లాడుతూ.. దాదాపు రెండు శతాబ్దాలుగా మా కుటుంబం ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు మృగశిరా కార్తీ ప్రవేశించిన ఘడియల్లో ఓ పదార్థాన్ని చేప ద్వారా రోగి నోట్లో వేస్తామని, అది వ్యాధి తీవ్రత ను బట్టి రోగి నాలుగు నుండి ఐదు సంవత్సరాలు తీసుకుంటే పూర్తిగా నయం అవుతోందని అన్నారు.ఈ సేవ మా కుటుంబ పెద్దలకు నూట తొంభై సంవత్సరాల క్రితం ఓ మునీశ్వరుడు బోధించారని. అప్పటినుండి నిస్వార్థంగా ఉచితంగా లక్షలాదిమంది శ్వాస సంబంధిత రోగులకు తరతరాలుగా ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకూ గత ప్రభుత్వాలన్నీ పూర్తి సహకారాన్ని అందిస్తూ అన్ని ప్రభుత్వ శాఖలు బాధ్యతగా ఏర్పాట్లు చేస్తూ వస్తున్నారని అమర్నాథ గౌడ్ అన్నారు. ఈ సంవత్సరం కూడా నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వ మాన్య ముఖ్యమంత్రి, సంబధిత ఇతర మంత్రులను అనుమతికి ఏర్పాట్లను చేయవలసిందిగా కోరామన్నారు. ఈ చేప ప్రసాదం పంపిణీకి ఎప్పటిలాగనే ఆర్టీసీ, జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్, మునిసిపాలిటీ, పోలీసులతో పాటు మత్స్య శాఖా కావాల్సిన చేపల్ని సిద్ధం చేయాల్సిందిగా లిఖిత పూర్వకంగా కోరామన్నారు.

# నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ,ఇంటర్ కాలేజీ లు తేని అసమర్థుడు దయాకర్ రావు

### –కాసోజు బ్రహ్మాచారి తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో కన్వీనర్



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): తొర్రూరు పట్టణంలో నిన్న నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని తీన్మార్ మల్లన్న పై.. చేసిన అనుచిత వ్యాఖ్యలను తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో కన్వీనర్ కాసోజు బ్రహ్మచారి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా మంత్రిగా ఉండి ఏనాడూ నిరుద్యోగ సమస్యలపై మాట్లాడకుండా కనీసం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ,ఇంటర్ కాలేజ్ తేని అసమర్థుడు దయాకర్ రావు అని, నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలని హెచ్చరించారు. పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ప్రోత్సాహకం అందించిన దాఖలాలు లేవని అన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న భారీ విజయంతో గెలుపొందడం ఖాయమని, బీఆర్‌ఎస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు సురేష్ సుమన్ గణేష్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలికి గాయం



నమస్తే హైద్రాబాద్ (దేవరుప్పుల ప్రతినిధి): దేవరుప్పుల మండలం రామరాజు పల్లి గ్రామానికి చెందిన వల్లాల నర్సమ్మ సోమవారం రోజు ఉపాధి హామీ కూలికి వెళ్లి పనిచేస్తున్న క్రమంలో గడ్డపార తాకి వేలు తెగడం జరిగింది. ఆమెను తక్షణమే 108 వాహనంలో ప్రథమ చికిత్స చేసి జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. వాహనంలో ప్రథమ చికిత్స చేసిన ఈఎంటి బిల్లా రాజిరెడ్డి, పైలెట్ ఈర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలి

### తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మధార్




నమస్తే హైదరాబాద్ ( పాలకుర్తి ప్రతినిధి): చారిత్రక నేపథ్యం ఉన్న జనగామజిల్లాకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని తెలంగాణ రజక ఉత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మధార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రజక వృత్తిదారుల సంఘం మండల ఉపాధ్యక్షులు గుమ్మడి రాజు పాపయ్య అధ్యక్షత వహించగా మధార్ పాల్గొని మాట్లాడుతూ జనగామ ప్రాంతము తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పుట్టినిల్లు అని అన్నారు చారిత్రక సాయుధ పోరాటములో నిజాం ప్రభుత్వానికి ఎదురోడ్డు పోరాడిన గడ్డ జనగామ అని వారన్నారు. సాయిద రైతాంగ పోరాటానికి ప్రాణాలు ఎదురొడ్డి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. భాంచంన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అనే గులాంగిరి విధానానికి తిరుగుబాటు చేసి తెలంగాణలో పేరుగాంచిన స్థానిక జమీందార్ విసునూరు రాపాక రామచంద్రారెడ్డి నిరంకుశత్వనికి ఎదురొడ్డిన పోరాటం చేసిన వీర వనిత ఐలమ్మ అని అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తాడిత పీడిత, సబ్బండ కులాలను ఏకం చేసి భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గ ప్రయోజనం కొరకు తన జీవితాన్ని ధారపోసిన వీరవనిత చాకలి ఐలమ్మ అనితెలిపారు .చారిత్రిక నేపథ్యమున్న జనగామ ప్రాంతానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని, గత ప్రభుత్వము చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని గుర్తించి ఐలమ్మ జయంతిని వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని తీర్మానం చేసిందిఅని అన్నారు .ప్రభుత్వం పరిశీలించి జనగామ జిల్లాకు ఐలమ్మ పేరు ప్రకటన చేయాలని వారు అన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 20: ఈనెల 27 న జరగనున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పట్ల శంకర్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. రాజ్యాంగాన్ని నాశనం చేయాలని బిజెపి కుట్ర చేస్తుందని, గిరిజనులు దళితులు వెనుకబడిన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం వల్ల దళిత గిరిజనులు బలహీన వర్గాలు తమ హక్కులను, వారికి రావలసిన వాటాలను కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత గిరిజనులు బహుజనులకు వెనుకబడిన వర్గాలకు దేశంలో ఆషామాషాగా రిజర్వేషన్లు రాలేదని, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం వల్ల రిజర్వేషన్ అమలులో ఉన్నాయని అన్నారు. అలాంటిది నేడు బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తుందన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తనకున్న ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చి ఎమ్మెల్సీగా పోటీ చేయడం మామూలు విషయం కాదన్నారు. తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులంతా అండగా నిలిచి ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓట్లతో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జీవో 46తో నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# అవిశ్వాసం నెగ్గలేక కాంగ్రెస్ అనైతిక రాజకీయాలు

- ఖర్చు పెట్టిన డబ్బుల కోసం అమర్ సింగ్ హైడ్రామా
- బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి




మేడ్చల్ జిల్లా, మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పెట్టిన అవిశ్వాసం నెగ్గలేక కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి అనైతిక రాజకీయాలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి అన్నారు. ఈరోజు పీర్జాదిగూడ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుధీర్ రెడ్డితన స్వార్థం కోసం అమర్ సింగ్ ను పావుగా వాడుకొని క్యాంపుల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిస్తున్నారని అన్నారు. అయితే పెట్టిన డబ్బులు బూడిదలో పోసిన పన్నీరు అవుతుందనే ఉద్దేశ్యంతోనే అమర్ సింగ్ హత్యా రాజకియాలకు పాల్పడుతున్నారన్నారు. అతనే తమ పార్టీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై, మద్దతుగా ఉన్న కార్పోరేటర్లపై సుమారు 25 కార్లలో తీసుకువచ్చిన ప్రైవేటు గూండాలతో దాడులు చేయించే ప్రయత్నం చేశారన్నారు. ఈ క్రమంలోనే ఔటర్ రింగు రోడ్డు పై అమర్ సింగ్ తీసుకువచ్చిన ప్రైవేటు గూండాలు, కొందరు కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యాలపై పోలీసులు కేసు నమోదు చేసే అవకాశం ఉండటంతో హస్పిటల్ పేరుతో హైడ్రామా చేస్తున్నాడని ఎద్దేవ చేశారు. సుదీర్ రెడ్డి కనుసన్నల్లో జరుగుతున్న ఈ వ్యవహారంలో అమర్ సింగ్ బలి పశువు అవుతాడని రఘువర్ధన్ జోస్యం చెప్పారు.

**– గెలవ లేక గోల పెడుతున్నారు...**

మేయర్ వెంకట్ రెడ్డి మున్సిపల్ చట్టం నిబంధనలకు లోబడి తన బలంను నిరూపించుకునేందుకు తానే మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి అవిశ్వాసం లెటర్ పెట్టారని, జూన్ 5వ తేదీన మేడ్చల్ జిల్లా కలెక్టర్ తేదీ ఇవ్వడంతో ఎలాగు గెలవలేమనే కాంగ్రెస్ నాయకులు గోల చేస్తున్నారని రఘు మండి పడ్డారు. సుదీర్ రెడ్డి ప్రలోభాలకు లొంగక పోవడంతో మా నాయకుడు వెంకట్ రెడ్డితో పాటు అతనికి మద్దతుగా ఉన్న కార్పోరేటర్లపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. అమర్ సింగ్ అతని అనుచరులు ఔటర్ రింగు రోడ్డుపై చేసిన హంగామా అంతా సీసీ టీవీ కెమెరాలలో ఎక్కడ దొరుకుతుందో అని ముందే వెళ్లి ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో మేయర్ మరియు ఆయనకు మద్దతుగా ఉన్న కార్పొరేటర్ల పై తననే కిడ్నప్ చేయాలని ప్రయత్నించారని పిర్యాదు చేయడం దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉందన్నారు.

**– ఘట్ కేసర్ పోలీసులకు ఫిర్యాదు...**

నిన్న రాత్రి 7.30 నిలకు బిఆర్‌ఎస్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ల పై దాడి మరియు కిడ్నప్ ప్రయత్నం సంఘటనపై ఈరోజు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో పీర్జాదిగూడా కార్పొరేషన్ బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి సదరు అమర్సింగ్ మరియు అతని అనుచరుల పైన పిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. దాడులు చేసి ప్రలోభాలకు గురిచేసి, బెదిరించి గద్దెనెక్కాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో ప్రజలే బుద్ధి చెబుతారు. కొందరి కాంగ్రెస్ పెద్దల చేతిలో పావుగా మారి అమర్ సింగ్ తన రాజకీయ భవిష్యత్తును ఆగం చేసుకుంటున్నాడన్నారు. విలేకరుల సమావేశంలో డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్,ఆంజనేయులు, బాలరాజు, కిరణ్, యాసారం శ్రీనివాస్, జోగి రెడ్డి,యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మనోరంజన్ రెడ్డి, నర్సింహ, శ్రీనివాస్, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.



# అడ్వకేట్ యుగంధర్ పై దాడి తోనే తుంగతుర్తి లో గాదరి కిషోర్ కుమార్ కి గుణపాఠం



నమస్తే హైద్రాబాద్, తిరుమలగిరి తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి తోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అవినీతితోపాటు దళిత బంధు అక్రమాలను ప్రశ్నించిన అడ్వకేట్ పర్రేపాటి యుగంధర్ పై దాడితోనే ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కు ప్రజలు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పారని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ అన్నారు సోమవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని తిరుమల సహకార జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు తుంగతుర్తి నియోజకవర్గం లో పది సంవత్సరాలుగా శాసనసభ్యులు గెలిచిన గాదరి కిషోర్ కుమార్ ఇసుక మాఫియా బుధందా ప్రశ్నించిన వారిపై దాడులు కోట్లాది రూపాయలు అవినీతి జరిగాయని అన్నారు ఆనాడు జరిగిన అవినీతిని ప్రశ్నించిన వారిపై తన అనుచరులతో దాడులతోపాటు అధికార బలం తో అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేసే వారని వారన్నారు, తిరుమల లో దళిత బందులో జరిగిన అవినీతి అక్రమాలను ప్రశ్నించినందుకే అడ్వకేట్ యుగంధర్ పై దాడితోపాటు హత్యాయత్నం చేశారని వారన్నారు దీంతో నియోజకవర్గ తో పాటు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించామని అన్నారు దీంతో ప్రజలు చైతన్యవంతమై బి ఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు అడ్వకేట్ యుగంధర్ మాట్లాడుతూ తనపై దాడి జరిగి సంవత్సరం పూర్తి అయిందని అన్నారు . తనపై దాడి జరిగిన సమయంలో నేను కనీసం బాధపడలేదని కానీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు అన్యాయం కాకూడదని ఉద్దేశంతోనే ఉద్యమించి గాదరి కిషోర్ కుమార్ కు తగిన గుణపాఠం చెప్పే వరకు తాను నిదురపోలేదన్నారు ఈరోజు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోయిందని అన్నారు తాను బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాదరి కిషోర్ కుమార్ ఎక్కడ నుండి పోటీ చేసిన అక్కడ నేను తాను పోటీలో ఉండి అతని అక్రమాలను బయటపెడతానని అన్నారు. దాడి జరిగిన సమయంలో తనకు సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ విలేకరు ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులుజంపాల రాజేష్ శాగంటి రాములు పార్టీ అనుబంధ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ పత్తేపురం సుధాకర్ ఏనుగుల కొమర మల్లు, గడ్డి దిలీప్. నాయిని కృష్ణ బొండ్ల వంశీ తదితరులు పాల్గొన్నారు

## ఖద్దరు వెనుక కన్నీటి వ్యథ లెన్నో.. సర్పంచ్ ఎన్నికలపై గ్రామాల్లో జోరుగా చర్చ



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ : రాజకీయ నాయకులు ఎంతో ఆర్భాటంగా తొడిగే ఖద్దరు చొక్కా వెనుక ఇతరులెవ్వరికి తెలియని కన్నీటి బాధలెన్నో ఉన్నాయి. రాజకీయం అనే రంగుల సముద్రంలో ఈదలేక అలసిపోతున్న రాజకీయ ఉద్దండులెందరో ఒడ్డున కూర్చుని వెనక్కి రాలేకా, ముందుకు వెళ్లలేక నిరీక్షిస్తున్న సందర్భాలను మనం సమాజంలో ఎన్నో చూస్తున్నాం. రాజకీయం అంటే అదేదో అద్భుత లోకమని భావించి యాధృచ్చికంగా ఆ రంగంలో ప్రవేశించి తీరా పీకల్లోతు కూరుకుపోయిన తర్వాత కానీ వెనక్కి రాలేమని తెలుసుకొని, మునుపటి జీవితం కోసం నిరీక్షిస్తున్న రాజకీయ బాధితులెందరో మనకు తారసపడతారు. అటువంటి వారి జీవితాల్లోకి తొంగిచూస్తే వారు పంటి బిగువున భరిస్తున్న బాధలెన్నో మనకు తెలుస్తాయి.

### జీవితాలు అతలాకుతలం..

రాజకీయ మోజు ఎందరో జీవితాలను అతలాకుతలం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఉన్నత స్థానంలో ఉన్న రాజకీయ నాయకుడి పరిస్థితి ఏమో కానీ, గ్రామ,మండల,జిల్లా స్థాయిలో రాజకీయం చేసే నాయకుల ఖర్చులు తడిసి మోపెడౌతున్నాయి. సర్పంచ్,ఎంపీటీసీ,ఎంపీపీ, జడ్పీటీసీ,సింగిల్ విండో చైర్మన్, నామినేటెడ్ పదవులు అనుభవించే వారు సైతం సంపాదించేది దేవుడెరుగు కానీ, కొందరు చేస్తున్న అడ్డగోలు ఖర్చులు మాత్రం వారికి గుదిబండలా మారుతున్నాయి. అధికార హోదా, దర్పం కోసం చేస్తున్న ఖర్చులు పెరిగి అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. పదవుల మీద వ్యామోహంతో ఎన్నికల్లో తలపడి కోట్లు ఖర్చుపెడుతున్నారు. ఈ సందర్భంగా సంసార జీవితాలు అతలాకుతలమైన పట్టించుకోకుండా రాజకీయంలో ముందుకే వెళ్లాల్సిన పరిస్థితులు కొందరికి ఏర్పడుతున్నాయి. ఎన్నికల్లో ఓడిన వారు పెట్టిన ఖర్చు వెనక్కి రాక నష్టపోతే, గెలిచిన వారు హోదా తగ్గకుండా చేసే ఖర్చులతో ఆర్థికంగా నష్టపోతున్నారు.

### కారుంటేనే హోదా అనుకుంటున్నారు !

ఒకప్పటి రాజకీయాల్లో ఓ స్థాయికి ఎదిగిన నాయకులే కార్లు మెయింటెన్ చేసేవారు. కానీ నేటి రాజకీయాల్లో ఆ పరిస్థితి లేదు. గ్రామస్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీ,ఇతర పదవుల్లో గెలిచిన వెంటనే దర్పం కోసం కార్లు కొంటున్నారు. ఇప్పుడున్న సమాజంలో లక్షో, రెండు లక్షలో చెల్లిస్తే కంపెనీలు వాయిదాల రూపంలో కార్లు ఇస్తున్నారు. ఈ రకమైన వాయిదాలతో కొనుగోలు చేసిన కార్లతో రోజు ఐదు మందిని కారులో ఎక్కించుకుని వారి రోజువారీ ఖర్చులు నాయకుడే భరించటం నేటి రాజకీయాల్లో పరిపాటిగా మారింది. ఏమి లేదన్నా రోజుకు రూ,3 నుంచి 4 వేల వరకు గ్రామస్థాయి నాయకుడికి ఖర్చవుతుంది. ఎంత లేదన్నా నెలకు రాజకీయాల కోసం లక్ష మించకుండా ఖర్చు చేసే నాయకులు ఎందరో ఉన్నారు. ఈ విధంగా ఏడాది మెయింటెన్ చేసేలోపు అనుచర వర్గం ఖర్చులు, కారు కంటూ తడిసి మోపెడై ఇవన్నీ చెల్లించేందుకు చేతిలో చిల్లి గవ్వ లేక ప్రిస్టేజి కోసం పెద్దలు సంపాదించిన ఆస్తిని అమ్మో, తాకట్టు పెట్టో డబ్బులు సర్ది, తెల్లారేసరికి ఖద్దరు ధరించి నిన్నటి లాగే ముఖం మీద చిరునవ్వు చిందించు కుంటూ ప్రజలతో మమేకం అవుతున్న నాయకులు మన కళ్ళముందే ఉన్నారు. మరి కొందరైతే రాజకీయ హోదా తగ్గించుకోలేక, సంపాదన లేక పిల్లల చదువులు, పెళ్లిళ్లు అప్పులు చేసే గొప్పగా చేస్తున్నారు.

### రాజకీయాల్లో ఆదాయం ఉంటుందా ?

వాస్తవంగా రాజకీయం అంటే సేవా దృక్పథం. క్రమంగా రాజకీయం ఒక ఫ్యాషన్ గా మారి కోట్ల సంపాదనకు పదవి కేంద్రబిందువుగా ఉందనే భ్రమలో గ్రామీణ నాయకులు,యువకులు మరికొందరు రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. వాస్తవంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిస్తే కొంత ఆర్థిక అధికారం ఉంటున్నప్పటికీ, లక్షల, కోట్లు మిగిలించుకునే పరిస్థితులు ఇక్కడేమి ఉండవు. ఎంపీటీసీ పదవి అంటావా మండల స్థాయిలో ఎంపీపీని ఎన్నుకునేందుకు అవసరమైన సంఖ్యకు మాత్రమే ఉపయోగపడి ప్రత్యేకాధికారాలంటూ ఏమి ఉండని పదవి ఎంపీటీసీ. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 15వ, ఆర్థిక సంఘం గ్రాంట్ జనాభా ప్రకారం ఒక్కో మనిషికి సగటున ఏడాదికి రూ,1610 చెల్లిస్తుంది.

పంచాయతీకి పన్నుల ద్వారా, రాష్ట్ర గ్రాంట్ ల ద్వారా ఏడాదికి వచ్చే నిధులు రూ,2 లక్షల నుండి రూ,5 లక్షలకు మించవు. ఈ నిధులన్నీ కూడా ప్రత్యేక నిబంధనల ద్వారానే ఖర్చు చేయాల్సి ఉంటుంది తప్ప, ఎన్నికైన సర్పంచ్ ఇష్టప్రకారమేమీ ఖర్చు చేసే అవకాశం ఉండదు. పదవీ కాంక్ష కోసం ఒక పంచాయతీకి ఏడాదికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా వచ్చే రూ,20,30 లక్షల నిధుల కంటే ఎన్నికల కోసం అభ్యర్థి చేసే ఖర్చు మాత్రం రూ,50 లక్షల వరకు ఉంటుందంటే రాజకీయాలు మనిషిని ఆర్థికంగా ఏ స్థాయికి దిగజారుస్తాయో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

### ఆలోచనా విధానాలు మారాలి..

రాజకీయాల్లో పోటీ చేసే నాయకులతో పాటు వారికి ఓటు వేసే ఓటరు ఆలోచనా విధానం కూడా మారినప్పుడే ప్రజాస్వామ్యానికి విలువ ఉంటుంది. తాజాగా గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు వస్తాయనే ప్రచారం జోరందుకుంది. ఏ ఒక్కరి నోట్లో చూసినా సర్పంచ్ ఎన్నికలు వస్తాయి, ఎవరు ఎంత ఖర్చు పెడతారో అనే చర్చ విస్తృతంగా జరుగుతుంది. ఓటుకు నోటు ఆశించకుండా అభివృద్ధి కోసం ఓటు వేస్తామని ఓటరు, తాను గెలిచేందుకు ఓటర్లను ఎటువంటి ప్రలోభాలకు గురిచేయనని నాయకుడు ప్రతిజ్ఞతో ఎన్నికల కార్యక్షేత్రం లోకి అడుగు పెట్టినప్పుడే అభివృద్ధి పరుగులు తీస్తుంది.ఖద్దరు చొక్కా కన్నీటి వ్యథ పటాపంచలౌతుంది.

## కాంగ్రెస్ బోనస్.. పెద్ద బోగస్.. మండిపడ్డ హరీశ్‌రావు



నమస్తే హైదరాబాద్ : కాంగ్రెస్ బోనస్ పెద్ద బోగస్ అని.. సర్కారు మరో ఎన్నికల హామీని తుంగలో తొక్కిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. నిరుద్యోగులకు నెలకు రూ.4వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చి, తాము ఆ మాట అనలేదని అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు వడ్లకు బోనస్ ఇచ్చే విషయంలో పచ్చి అబద్ధాలాడి రైతులను మోసం ఆరోపించారు. రైతులు పండించిన వరి పంటకు క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చిందని.. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మారుతుందని విమర్శించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



పాలకుర్తి ఇంచార్జ్ పల్లా సుందర్ రాంరెడ్డి దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాలకుర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి ఇంచార్జ్ పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ ,ఖమ్మం ,నల్గొండ పట్టుభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పాలకుర్తి మండల గ్రామాల ఇన్చార్జులు మండల నాయకులకి సోషల్ మీడియా మిత్రులకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని పాలకుర్తి మండల ఇన్చార్జి పల్లా సుందర్ రాంరెడ్డి పిలుపునిచ్చారు.


## అధికారికంగా టీజీ అమలు.



, నమస్తే హైద్రాబాద్ సూర్యాపేట ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై టీఎస్ బదులుగా టీజీ అని అధికారంగా అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, అధికారిక పత్రాలు(లెటర్ హెడ్, రిపోర్టు, నోటిఫికేషన్ ఇతరత్రా), ప్రభుత్వ కార్యాలయాలు, వెబ్ సైట్లు, ఆన్లైన్ ప్లాట్ఫామ్ ఇతర అధికారిక సంప్రదింపుల్లో టీజీ అని తక్షణమే అమలు చేస్తా మని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల ప్రధాన అధికారిక కమ్యూనికేషన్ అంతర్గతంగా, బహిర్గతంగా టీజీ అని ఉపయోగించాలని, టీజీగా నవీకరించి ప్రచురించిన సామగ్రిని వినియోగిం చాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజీవ్ గాంధీ 33 వర్ధంతి వేడుకలకు కాంగ్రెస్ శ్రేణులు హాజరవ్వాలి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు



.దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు మాట్లాడుతూ. నేడు మంగళవారం రాజీవ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10:30కు రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళు లర్పించడం జరుగుతుంది .కావున మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు. బీసీ సెల్ మండల అధ్యక్షులు .ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు. మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు. కిషన్ సెల్ మండల అధ్యక్షులు. మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మహిళా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. ఎంపీటీసీలు. సోషల్ మీడియా కోఆర్డినేటర్లు. గ్రామ యూత్ అధ్యక్షులు. మాజీ సర్పంచులు. వార్డ్ సభ్యులు .కాంగ్రెస్ పార్టీ యువకులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ. మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు పిలుపునిచ్చారు


## సర్వీస్ ఓట్లను భద్రపరచిన ఎన్నికల సిబ్బంది



నమస్తే హైదరాబాద్ :, కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,అసెంబ్లీ నియోజకవర్గం సర్వీస్ ఓట్లను స్థానిక ఆర్డిఓ కార్యాలయం లో ఎన్నికల అధికారులు చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ సమక్షంలో సోమవారం భద్ర రావు పరచడం జరిగింది. .నియోజకవర్గంలో 66 సర్వీస్ ఓట్లు నమోదు కాక ఇప్పటికే 23 ఓట్లు మాత్రమే పోస్టల్ ద్వారా ఎన్నికల అధికారులకు అందిన వాటిని స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పరిచారు.మిగిలిన ఓట్లకు జూన్ 4 ఉదయం 8 గంటల వరకు అవకాశం ఉన్నట్లు ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిటిఓ ప్రసాదు,వైసిపి, పార్టీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ ముప్పవరపు. కిషోర్ టిడిపి పార్టీ ఛీప్ ఎలక్షన్ ఏజంట్ సిహెచ్ హరికృష్ణ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సినిమా

## కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'కన్నప్ప' టీమ్..



ఫ్రాన్స్ రాజధాని పారిస్ వేదికగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అంగరంగ వైభవంగా జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయిన అందాల తారలు, నటులు, నటీమణులు ఇక్కడి రెడ్ కార్పెట్ పై ర్యాంప్ వాక్ చేస్తున్నారు. ఇక ఇండియా నుంచి ఐశ్వర్యా రాయ్ బచ్చన్, శోభిత ధూళిపాళ, ఊర్వశి రౌతెలా తదితరులు కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో సందడి చేశారు. వీటికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. తాజాగా కన్నప్ప చిత్ర బృందం ఈ ఫిల్మ్ ఫెస్టివల్ కు హాజరైంది. మంచు విష్ణు- వెరానిక దంపతులు, మోహన్ బాబు, ప్రముఖ కొరియోగ్రాఫర్ ప్రభుదేవా రెడ్ కార్పెట్‌పై సందడి చేశారు. 'హారిజన్: యాన్ అమెరికన్ సాగా' స్పెషల్ స్క్రీనింగ్‌లో వీరంతా పాల్గొన్నారు. ఈ విషయాన్ని హీరో మంచు ట్విట్టర్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజి క మాధ్యమాల్లో వైరల్ గా మారిది. కాగా ఇదే ఫిల్మ్ ఫెస్టివల్ వేదికగా కన్నప్ప టీజర్ ను లాంఛ్ చేయనున్నారని సమాచారం.కాగా మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా కన్నప్ప తెరకెక్కుతోంది. ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో స్టార్ యాక్టర్స్ కనిపించనున్నారు. పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ బాబు, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, శరత్ కుమార్, నయనతార, ప్రీతి తదితరులు కన్నప్ప సినిమాలో నటించనున్నారు. ఇక టాలీవుడ్ సీనియర్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ కూడా ఈ ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టులో భాగమైనట్లు మేకర్స్ ఇటీవల ప్రకటించారు.

## ఇది కదా అసలైన అభిమానం..





టాలీవుడ్ సినిమా ఇండస్ట్రీలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆర్ఆర్ఆర్ సినిమాతో ఆయనకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఏర్పడ్డారు. ప్రస్తుతం దేవర సినిమాలో బిజీగా ఉంటోన్న తారక్ సోమవారం (మే 20) పుట్టిన రోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా పలువురు హీరోలు, నటీనటులు, అభిమానులు, నెటిజన్లు యంగ్ టైగర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇక ఎన్టీఆర్ పుట్టిన రోజు అంటే అతని అభిమానులకు పండగే. ఎక్కడ చూసినా కటౌట్లు, పోస్టర్లు, కేక్ కటింగ్స్ కార్యక్రమాలు ఉండనే ఉంటాయి. అదే సందర్భంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా 'రా ఎన్టీఆర్ 2.0' వ్యవస్థాపకులు పెద్ద ఎత్తున రక్తదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా ఈ టీమ్ స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అవసరమైన వారికి ఆపన్న హస్తం అందించడంలో ఈ టీమ్ సభ్యులు ఎప్పుడూ ముందుంటారు. ఇందుకోసం సోషల్ మీడియాలో ఒక పేజీని కూడా క్రియేట్ చేశారు. ఈ నేపథ్యంలో తారక్ బర్త్ డేను పురస్కరించుకుని పెద్ద ఎత్తున రక్తదానం కార్యక్రమం నిర్వహించారు.ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు 'ఇది కదా అసలైన అభిమానం%ౌ% వీరు కదా నిజమైన ఫ్యాన్స్' అంటూ ఎన్టీఆర్ అభిమానులపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో దేవర అనే సినిమా చేస్తున్నారు జూనియర్ ఎన్టీఆర్. బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే మరో మలయాళ ముద్దుగుమ్మ కూడా సెకెండ్ లీడ్ హీరోయిన్ గా కనిపించనుంది. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ప్రతి నాయకుడిగా కనిపించనున్నాడు.





## ఈ జ్యూస్‌లను క్రమం తప్పకుండా తాగితే..



ప్రస్తుతం అనేక మందిని ఇబ్బందిపెడుతున్న ఆరోగ్య సమస్యల్లో థైరాయిడ్ ఒకటి. థైరాయిడ్ హార్మోన్ అసమతుల్యత వల్ల ఏర్పడే ఆరోగ్య సమస్య. దీంతో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. మందులతో పాటు థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారు కొన్ని హెూం రెమిడీస్ పాటిస్తే అద్భుత ప్రయోజనం ఉ ంటుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇంట్లోనే తయారు చేసుకునే ఇలాంటి పానీయాలు థైరాయిడ్ బాధితులకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయి. అలాంటి ఆరోగ్యకర డ్రింక్స్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం%ౌ%క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్‌థైరాయిడ్ బాధితులకు క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్ తీసుకోవడం మంచిది. మజ్జిగలో ఫైటోన్యూట్రియెంట్స్, లైకోపీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. అలాగే ఈ డ్రింక్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. థైరాయిడ్ చికిత్స కోసం తాజా క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్ క్రమం తప్పకుండా చేసుకుని తాగటం చాలా మంచిది.మజ్జిగ..రోజువారీ ఆహారంలో మజ్జిగను తప్పని సరిగా చేర్చుకోవటం కూడా థైరాయిడ్ బాధితులకు మంచి ఫలితాలు ఇస్తుంది. . మజ్జిగ గట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. హైపోథైరాయిడిజంలో మంటను తగ్గిస్తుంది. ఎందుకంటే మజ్జిగలో ప్రోబయోటిక్స్ ఉంటాయి.యాపిల్ సైడర్ వెనిగర్..ఒక గ్లాసు నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ ను వేసి బాగా కలుపుకుని తాగాలి. ఆల్కలీన్ స్వభావం కలిగిన ఈ పానీయం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అలాగే మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది థైరాయిడ్ హార్మోన్ స్రావాన్ని కూడా నియంత్రిస్తుంది.బాదం పాలు..బాదం పాలు శరీరంలో మంటను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. పాలు లేదా పాల ఉ త్పత్తులకు అలెర్జీ ఉన్నవారు బాదం పాలు తాగవచ్చు. స్మూతీస్ కాకుండా, మీరు టీ, కాఫీ, బాదం పాలను తాగితే మంచిది.పసుపు పాలు..పాలు, పసుపు కలిపి తాగటం థైరాయిడ్ బాధితులకు మంచి ఉపశమనం అంటున్నారు నిపుణులు. వేడి పాలలో చిటికెడు పసుపు కలుపుకుని తాగాలి. ఈ మిశ్రమంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. అంతేకాకుండా, పసుపులో ఉండే కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఈ డ్రింక్ పోషక విలువలను పెంచుతుంది. థైరాయిడ్ సమస్యలకు పసుపు పాలు చాలా ఉపయోగకరంగా పనిచేస్తుంది.అశ్వగంధ, శతావరి..అశ్వగంధ, శతావరి థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. మీ రోజువారీ ఆహారంలో ఈ రెండు మూలికలతో చేసిన టీని చేర్చుకోవటం మంచిది. కావాలంటే మీరు గ్రీన్ టీ కూడా తాగవచ్చు. మీరు ఖాళీ కడుపుతో హెర్బల్ టీ తాగితే మీరు మరిన్ని ప్రయోజనాలను పొందుతారు.ఆకు కూరలతో జ్యూస్%ౌ %బచ్చలికూర, కొత్తిమీర, పుదీనా వంటి ఆకుపచ్చటి కూరగాయలతో చేసిన జ్యూస్‌లను క్రమం తప్పకుండా తాగుతూ ఉంటే.. థైరాయిడ్ సమస్యకు మంచి ఉపశమనం లభిస్తుంది. పచ్చటి ఆకు కూరల రసంలో వైద్యం చేసే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. దీంతో పాటు దోసకాయ లేదా నిమ్మరసం కూడా తాగొచ్చు.

## పొట్ట కొవ్వును త్వరగా తగ్గించుకోవాలా..?




బరువు తగ్గడానికి, పొట్ట కొవ్వును తగ్గించుకోవడానికి చాలా కష్టపడి వ్యాయామం చేయాలి. కానీ, కొన్ని మూలికలు బరువు తగ్గడానికి కూడా మీకు సహాయపడతాయి. బొడ్డు కొవ్వును కరిగించడంలో మీకు సహాయపడటానికి ఇక్కడ కొన్ని సాధారణ, చిట్కాలు బరువు తగ్గించేందుకు బెస్ట్ నివారణలుగా పనిచేస్తాయి.. వెల్లుల్లి :- వెల్లుల్లి వంటి సహజ వంటగది మూలికలు వివిధ ఆహారాల రుచి, వాసనను మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రొటీన్, మాంగనీస్ మరియు ఇతర విటమిన్లు, మినరల్స్ బెల్లీ ఫ్యాట్ బర్న్ చేయడంలో సహాయపడతాయి.2. దాల్చినచెక్క, తేనె టీ :- దాల్చినచెక్క, తేనె టీలో ఉండే యాంటీ బాక్టీరియల్, యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు దీనిని పోషక ఆహారంగా చేస్తాయి. సాధారణ వ్యాయామంతో పాటు దాల్చిన చెక్క, తేనె టీ తాగడం వల్ల శరీరంపై దీర్ఘకాలిక సానుకూల ప్రభావాలు ఉంటాయి.. తేనెతో నిమ్మకాయ నీరు :- రోజూ ఉదయాన్నే నిమ్మరసం తాగడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోకుండా కాపాడుతుంది. తేనె ఒక సహజ స్వీటెనర్, దాని రుచిని మెరుగుపరచడానికి నిమ్మకాయ నీటిలో చేర్చవచ్చు.

4.పెరుగు :- పెరుగు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే మీ శరీరంలోని పొట్ట కొవ్వును కరిగించి జీవక్రియను పెంచుతుంది. యోగర్ట్ ప్రోబయోటిక్స్, ఫైబర్, ప్రొటీన్, విటమిన్స్, మినరల్స్ అద్భుతమైన మూలం. ఇది గట్ ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

5. చియా విత్తనాలు :- విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, పొటాషియం, మరెన్నో శరీరం సరిగ్గా పనిచేయడానికి అవసరమైన అనేక ముఖ్యమైన అంశాలకు చియా గింజలు మంచి మూలం. చియా విత్తనాలు మీరు తక్కువ తిన్నా కూడా కడుపు నిండుగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి మీకు సహాయపడతాయి.

## నాకౌట్‌లోనూ అదరగొట్టేనా?



గత 16 సీజన్లుగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ టైటిల్ కోసం ఎదురుచూస్తోంది. ఈ సీజన్ లో కూడా ప్రారంభం నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్ కోసం పోటీలో ఉంది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ తర్వాత పురుషుల జట్టు కూడా అగ్రస్థానానికి చేరుకుంటుందని అభిమానులు ఆశించారు. అయితే అదేమీ జరగలేదు. తొలి మ్యాచ్‌లోనే చెన్నై సూపర్ కింగ్స్ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఆ తర్వాత పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గెలిచి మళ్లీ విన్నింగ్ ట్రాక్‌లోకి వచ్చేందుకు ప్రయత్నించింది. కానీ వరుసగా ఆరు పరాజయాలు ఎదురయ్యాయి. దీంతో ఆ జట్టు ప్లేఆఫ్‌కు చేరుకుంటుందని ఎవరూ అనుకోలేదు. అయితే గోడకు కొట్టిన బంతిలా గట్టిగా తిరిగొచ్చింది బెంగళూరు జట్టు. వరుస విజయాలు సాధించి ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది. ఇప్పుడు ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది ఆర్సీబీ. ఐపీఎల్ చరిత్రలో %=జదీ% మూడు సార్లు ఫైనల్ ఆడింది. మొత్తం 16 సీజన్లలో 14 సార్లు ప్లేఆఫ్‌లు ఆడే అవకాశం లభించింది. అలాగే మూడు ఎలిమినేటర్ మ్యాచ్‌లు మాత్రమే ఆడింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..